# ఉగాది ఏర్పట్లపై.. సన్నాహక సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రభాతవార్త**
శ్రీగిరిక్షేత్రంలో మార్చి 27 తేది నుండి 31వ తేది వరకు జరుగనున్న ఉగాది మహోత్సవాల ఏర్పాట్లపై శనివారంనాడు కార్యలయ సమావేశ భవనములో కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దేవస్థానం డ్యాప్యూటి ఈఓ, దేవస్థానం అన్ని విబాగాల అధిపతులు (యూనిట్ అఫీసర్స్), పర్యవేక్షకులు, ఆధ్యాపక (స్థానాచారు ్యలు)సంబందింత సిబ్బంది పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లడుతూ మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని చెబుతూ సిబ్బంది అందరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి కాకుండా మహరాష్ట్రలోని వివిద ప్రాంతాల నుండి ఆదిక సంఖ్యాలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని కోణాల నుండి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్ని పూర్తి చేయవలసిందిగా సంబందిత అదికారులను ఆదేశించారు. కాలినడకన అటవిమార్గంలో వచ్చే భక్తులకు ముఖ్యంగా మంచినీటిని అందించడంలో ప్రత్యేక శ్రద్ద కనబరచాలని అన్నారు. అదే విధంగా తాత్కలిక వసతి, మంచినీటి సరఫరా, స్వచ్ఛంద సేవకుల సహకారం, దాతల సహకారం, విధ్యుద్దికరణ, వైధ్యఆరోగ్య సేవలు, పారిశుధ్యం, సూచికబోర్డులు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచార కేంద్రాల ఏర్పాట్లు అన్ని కార్యక్రమాలను సజావుగా పూర్తిచేయాలని అన్నారు. ఉగాది మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సంయుక్తంగా సహకరించాలని చెప్పారు.

# ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..!

**: ఆశ్వవాహనంపై ఆదిదంపతులు ఆలయ ఉత్సవం**

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రబాతావార్త :**
మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాలు పిబ్రవరి 19వ తేది నుండి 11 రోజుల పాటు అంగరంగ వైభంగా శ్రీగిరి క్షేత్రంలో జరిగాయి. ఈ నేపధ్యాంలోనే శనివారంనాటితో ఉత్సవాలు ముగిసాయి. ఈ ఉత్సవాల భాగంగా ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లుకు విశేష పూజలను జరిపించబడ్డాయి. ఆశ్వవాహనంపై ఆదిదంపతులకు ఆలయ ఉత్సవం:-ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలో భాగంగా సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఆశ్వవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను ఆశ్వవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడ్డాయి. తరువాత ఆలయ ప్రాంగణంలో ఆలయ ఉత్సవం నిర వ్వహించబడింది.

**నేత్రనందకరం పుష్పోత్సవం-శయనోత్సవం:** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడింది. ఈ పుష్పోత ్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లను పసుపు, చేమంతి, తెలుపు, నీలంచేమంతి, నందివర్ధనం, గరుడవర్ధనం, మొదలైన 21 రకాలకు పైగా పుష్పాలతో విశేషంగా ఆరి ్ంచడం జరిగింది. తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవను నిర్వహించి శయనోత్సవం జరిపించబడింది. ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గోన్నారు.



# గురుభక్తి ఉత్సవాల్లో పాల్గొన్న.. మంత్రి లోకేష్

- ఆహ్వానం పలికిన జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి. ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి
- మంత్రికి అవార్డు అందజేసిన పీఠాధిపతి
- నూతన కారిడార్‌ను ప్రారంభించిన మంత్రి
- ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదం పొందిన మంత్రి





**మంత్రాలయం, మార్చి 1, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శనివారం నుండి ప్రారంభమైన గురుభక్తి ఉత ్సవాల్లో మొదటి రోజున రాష్ట్రఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఉదయమే తాడేపల్లి నుండి బయలుదేరిన మంత్రి పదిగంటలలోపు మంత్రాలయం విచ్చేశారు. మంత్రాలయం హెలిప్యాడ్ వద్ద మంత్రికి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి, కలెక్టర్ రంజిత్‌భాష, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్‌లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి చేరుకొని శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మంగళ హారతులిచ్చారు. శ్రీమఠం ప్రాకాంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రికి పీఠాధిపతి చేతులమీదుగా శ్రీ రాఘవేంద్రస్వామి ప్రశస్తి అవార్డును అందజేశారు. శ్రీమఠం మాఢవీదుల్లో నిర్వహించిన శ్రీ రాఘవేంద్రస్వామి స్వర్ణరథాన్ని పీఠాధిపతితో కలిసి లాగారు. శ్రీమఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కారిడార్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం పీఠాధిపతి మంత్రిని ప్రత్యేక మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షి తలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎంఎల్ఏ కెఈ శ్యాంబాబు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పన్నగ వెంకటేష్, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చూడి ఉలిగయ్య, జెసి నవ్య, సబ్‌కలెక్టర్ మౌర్యభర ద్వాజ్, డిఎస్‌పి ఉపేంద్రబాబు, సిఐ రామాంజులు, తహశిల్దార్ రవి శ్రీమఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, సురేష్ కోణాపూర్ తదితరులు పాల్గొన్నారు.





## తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా..
# ముందస్తు చర్యలు

**- నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్**



**కర్నూలు మున్సిపల్, మార్చి 1, ప్రభాతవార్త:**
వచ్చే వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను అదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి నగర పాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్మార్ట్‌సిటికి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులను అదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తరువాత గడువులోగ తప్పనిసరిగా పూర్తిచేయాలని సూచించారు. పారిశుధ్య పనులు మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు రోజువారి సామార్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తసేకరణ వాహనాల కొరత ఉన్నందున మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ యస్ రవీంద్రబాబు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ యన్ చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదిప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలవంక చూసే.. నెలవంక..!

- నేటి నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాస ఉపవాస దీక్షలు..
- నెల రోజుల పాటు కఠోర దీక్ష చేపట్టనున్న ముస్లీంలు..
- ప్రత్యేక తరహ నమాజులు..



**"భక్తి, త్యాగం, ప్రేమ, సోదర భావానికి ప్రతీక అయిన రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం నుండి ప్రారంభమవుతున్నాయి.. ఇతర ఏ మాసాల్లో లభించని పుణ్యఫలం రంజాన్ మాసంలో మాత్రమే లభిస్తుందని అచంచలమైన విశ్వాసంతో ముస్లీం సోదరులు ఈ మాసాన్ని అత్యంత పవిత్రంగాభావించి వారి ధర్మ గ్రంథమైన దివ్య ఖురాన్‌లో ఆదేశించినట్టుగా అన్ని నియమాలను తప్పకుండా పాటిస్తారు.. ముస్లీంలు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు"..**

**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త**
"చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్ దీనిని ముస్లీంలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెల భావిస్తారు.. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలోనే ఆవిర్భవించడమే..క్రమ శిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు"..

ప్రపంచలోని ముస్లీంలు అందరికీ అత్యంత ప్రాముఖ్యతమైన మాసం రంజాన్ మాసం.. నెలవంక కనబడటంతో ఆదివారం నుంచి ముస్లీంలు రంజాన్‌ఉపవాసాల దీక్షల్లో పాలుపంచుకుని అల్లాహ్‌పై తమకున్న భక్తి భావాలను చాటి చెబుతారు.. రంజాన్ ఉపవాస దీక్షలో ప్రతి వ్యక్తి పాలుపంచుకుంటారు. సన్మార్గంలో నడుస్తూ పరిశుద్ధమైన జీవనం కొనసాగించాన్నదే ఇస్లాం ముఖ్య ఉద్దేశ్యం.. ఇస్లాం మతాన్ని ఆచరించే ప్రతి వ్యక్తి కామం, క్రోధం, అహంకారంహింసా వంటి దుర్గణాలకు దూరంగా ఉండి అల్లాహ్ నామస్మరణంతో శాంతి, సహనం వంటి సద్గుణాలతో కూడిన జీవితం సాగించాలని మత గ్రంథాలద్వారా తెలుస్తుంది..ఇలాంటి పవిత్రమైన జీవనాన్ని కొనసాగించాలంటే అల్లాహ్‌పై విశ్వాసం కలిగి ఉంటూ ప్రతిరోజూ 5 పూటల నమాజు చేయవలసిఉంటుందని పవిత్ర గ్రంథం ఖురాన్ చెబుతోంది. నిరంతరం ఆధ్యాత్మిక జీవనం కొనసాగించేందుకు తగిన ప్రేరణ అవసరమని, కావున మనిషిలోనని ఆధ్యాత్మిక చింతన రగిల్చేందుకు సంవత్సరంకు ఒక సారి నెల అంతా రంజాన్ మాసంలో కఠిన నిబంధనలతో కూడిన ఉపవాస దీక్షను పాటించడంజరుగుతుంది..మహ్మద్ ప్రవక్తలా ఇల్లాహ ఇల్లాలా అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్రచెబుతోంది.. పవిత్ర మాసంలో దాన ధర్మాలకు కూడా ప్రత్యేక స్థానం ఉంది.. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లీంల ప్రగాఢ నమ్మకం..

**ప్రత్యేక ఉపవాస దీక్షలు:** రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్షచేపడుతారు..వయస్సులో తారతమ్యాలు లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తిశ్రద్దలతో ఉపవాస దీక్షలో ఉంటారు.. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యవసాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు..ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని చెబుతుంది. ఉపవాసదీక్షలు(రోజా) సహారీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది.. ఇఫ్తార్ విందులు ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లీంలు ఆ తరువాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు..

# రాయలసీమలో వలసలు నివారించడమే.. ప్రధాన లక్ష్యం

- సమృద్ధిగా వర్షాలు కురవాలి
- రైతులు సంతోషంగా ఉండాలి
- రాష్ట్రఐటి,విద్యాశాఖ మాత్యులు లోకేష్

**మంత్రాలయం, మార్చి 1, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో వలసలు నివారించి ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహిస్తున్న గురుభక్తి ఉత ్సవాలకు ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకన్నా రాయలసీమ జిల్లాల ప్రాంత ప్రజలు ఎక్కువగా వలసలు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. స్థానికంగా ప్రజలకు ఉపాధి లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో అనేక పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగులకు, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత ్సరం ఖరీఫ్ సీజన్‌లో భగవంతుడి దయవలన వరా ్షలు సమృద్ధిగా కురవాలన్నారు. తద్వారా రైతులకు పంటలు బాగాపండి సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎంఎల్‌ఏ కెఈ శ్యాంబాబు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చూడి ఉలిగయ్య, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కలెక్టర్ రంజిత్‌భాష, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



# బనగానపల్లెలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ

**- బనగానపల్లెలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి బీసీ ఆదేశం**

**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకరా ్యర్థం చేపట్టిన పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులు మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలువకుండా ప్రత ్యమ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించడం జరిగింది. సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని అదే సమయంలో పనుల నాణ ్యత విషయంలో రాజీ పడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఈవోఆర్డీ సతీష్ కుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రమణ, ఖాసీం, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మికులుగా మారుతున్న బడిపిల్లలు

**- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**





**నంద్యాల, మార్చి 1, ప్రభావార్త ప్రతినిధి:**
నంద్యాల జిలా ్ల ఏర్పడినప్పటి నుంచి బాలకార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తున్నది. శీతలపానీయాలు, హోటళ్లు, భవననిర్మాణం, బీడికార్మికులు, చికెన్ పకోడ, ఎక్సిబిషన్‌తో పాటు సినిమా థియేటర్ల వద్ద భిక్షాటన చేస్తున్న పిల్లలు కనిపిస్తారు. వీరంతా 16సంవత్సరాల లోపు పిల్లలే. వీరిని ఏదో ఒక అధికారి(18లైన్ డిపార్టుమెంటు, పిల్లలల మీద పనిచేసే అధికాగరి) చూస్తునే ఉంటారు. పిల్లలు ఉదయం సాయంత్రం ఎక్కువగా కనిపిస్తారు. అప్పుడు అదికారులు తనిఖీ చేయరు కాబట్టి జిల్లాలో ఎక్కడ చూసిన పసిమొగ్గలు, వారి చిట్టి చేతులతో పనులు చేయించుకుంటున్న యజమాను లను శిక్షించిన అధికారులు కరువే. ఎందుకంటే అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేసిన నామమాత్రపు జరిమానాలు వేసి చేతులు దులుపుకొంటున్నారు తప్ప పిల్లలకు న్యాయం జరుగడం లేదు. ఆడపిల్లలు వారి పిల్లలు కారు కాబట్టి జిల్లా సర్వోన్నత అధికారి ఒక సమావేశంలో అడుగుతూ పిల్లలతో పనిచేయించుకుంటున్న యజమానులకు కేసులు పెట్టినారంటే అని అనవడంతో అధికారులు నోరెళ్లబెట్టారు. దిక్కులు చూశారు కాని కలెక్టరు వార్నింగ్ ఇచ్చారు. జిల్లాలో లైన్‌డిపార్టుమెంటు వారికి దొరికిన వారిని దొరికినట్లుగా వదిలివేశారు. అధికారులకు ప్రభుత్వం వేలకు వేలు జీతాలు, కారు ఇస్తున్నప్పటికి పిల్లల జీవితాలు కనబడవు. వారు ఎందుకు పనులకు వెళుతున్నారు. వారి ఆర్థికపరిస్థితి ఏమిటి అనే ఆలోచన అధికారులకు చిత్తశుద్ధిలేదు. జిల్లా కలెక్టరు జోక్యం చేసుకుని బాలకార్మికుల ను బడివైపు పంపగలరని సామాన్యప్రజలు కోరుతున్నారు.

## రెండు రాష్ట్రాల మధ్య
# జల వివాదం..!

**- అనుమతి లేకుండా ఎల్ఎల్‌సీ కాలువ నీరు కర్ణాటక రిజర్వాయర్‌కు మళ్లింపు - అడ్డుకున్న అధికారులు**



**హాలహర్వి, మార్చి01, ప్రభాతవార్త;** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతోంది. ఎల్ఎల్‌సీ కాలువ ఆంధ్ర సరిహద్దు 135వ కి.మీ. వద్ద కర్ణాటక అధికారులు అనుమతి లేకుండా ఆంధ్ర నీటి వాటాను కర్ణాటక రిజర్వాయర్‌కు మళ్లించేందుకు కాలువ గట్టుపై అండర్ గ్రౌండ్ పైపులైన్ కోసం జేసీబీల ద్వారా పైపులైన్ కోసం కాలువ తవ్వుతున్నారు. విషయం తెలుసుకున్న తుంగభద్ర డ్యాం అధికారులు ఎస్‌డీఓ హాసన్‌బాషా, జేఈ దుర్గాప్రసాద్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని మోకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాలువ గట్టు తవ్వకం పనులు నిలిపివేశారు. కర్ణాటక ఎర్రగుడి రిజర్వాయర్‌లో నీరు లేక ఎండిపోయింది. తాగునీటి సరఫరా కోసం ఎల్ఎల్‌సీ కాలువ నుంచి రిజర్వాయర్‌కు మళ్లిస్తున్నామని కర్ణాటక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. అయితే ఆంధ్ర నీటి వాటాను అనుమతి లేకుండా కాలువ గట్టును తవ్వడం నేరమని డ్యాం అధికారులు ఎస్‌డీఓ హాసన్‌బాషా, జేఈ దుర్గాప్రసాద్‌లు కర్ణాటక అధికారులతో వాగ్వాదం చేశారు. వెంటనే కాలువ తవ్వకం పనులు నిలిపివేయాలని ఆదేశించారు. కలెక్టర్ అనుమతి తీసుకోవాలని డ్యాం అధికారులు కర్ణాటక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. దీంతో కాలువ తవ్వకం పనులు నిలిపివేశారు. విషయం తెలుసుకున్న బళ్లారి రూరల్ ఎమ్మెల్యే నాగేంద్ర కాలువ గట్టును తవ్వకుండా మోటార్ల ద్వారా రిజర్వాయర్‌కు నీరు మళ్లించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. దీంతో కాలువ తవ్వకం పనులు నిలిపివేసి మోటార్ల ద్వారా రిజర్వాయర్‌కు నీరు మళ్లిస్తున్నారు.





# 9 నెలలుగా 99శాతం పెన్షన్లను 1వ తేదీనే విజయవంతంగా అందజేస్తున్నాం - మంత్రి బీసీ

**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:** ఎన్డీయే కూటమి, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లె మండలంలోని నందివర్గం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందివర్గంలో పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే పింఛన్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత 9 నెలలుగా 1వ తేదీన 99శాతం పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే సచివాలయ ఉదో ్యగులు, ప్రభుత్వ ఉద్యోగుల సాయంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. శనివారం నాడు ఒక్క బనగానపల్లె మండలంలోనే దాదాపుగా రూ.5.35కోట్లు పింఛన్ల పంపిణీ ద్వారా అందజేశామని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్‌సిక్స్‌ను అమలు చేస్తూ పింఛన్‌ను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద



ప్రజల అవసరాలను గుర్తించి, వృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలనే లక్ష ్యంతో పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు సంక్షేమం, అభివృద్ధిని సమపాళల్లో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరే ంద్ర మోడీ, ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూ ్యటీ సీఎం పవన్ కళా ్యణ్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లను పరుగులు పెట్టిస్తున్నమన్నారు. గత ఐదేళ్లల్లో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార ్యక్రమం చేపట్టి తట్టెడు మట్టి వేసిన పాపానపోలేదన్నారు. పైగా ఆర్థికంగా రాష్ట్రం నష్టపోయేలా నాటి పాలన సాగిందన్నారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం సహకారంతో రేయింబవళ్లు కష్టపడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత వైఫల్య పాలనలో పంచాయతీలను, సర ్పంచ్‌లను పూర్తిగా నిర్వీర ్యం చేశారన్నారు. నేడు పల్లెపండుగ ద్వారా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో బడ్జెట్‌లో అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు సమప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. వైఎస్సీపీ ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే విషయం మరిచిపోయి ప్రతిపక్షహోదా కోసం పోరాటం చేయడం విడ్డూరమన్నారు. గత తొమ్మిది నెల పాలనలో రాష్ట్రంలో ఉద్యోగులు, రైతులు, అన్ని వర్గాలకు సంతృప్తికరమైన పాలన అందిస్తున్నమనా ్నరు. రాబోయే కాలంలో పోలవరం, అమరావతి కూడా పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో అవినీతిని కూడా వెలికితీస్తామన్నారు.

## ప్రయాసతో పరీక్షలకు పరుగులు..

– పరీక్షలను రాసేందుకు ఇంటర్ విద్యార్థుల ఫీట్లు..
– ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలు..

**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి అధికారులు నిర్ణయించిన సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినట్లైతే పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశం లేదనే నిబంధనతో ఇంటర్ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉరుకులు, పరుగులు పెట్టారు..శనివారం ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలనే ఆతృతతో కెటాయించిన కేంద్రాలకు చేరుకునేందుకు ప్రయాస పడ్డారు. అంతేకాక కేంద్రానికి చేరుకున్నప్పటికి పరీక్ష హాలు



గురించి బోర్డులో తమ నంబర్లను తెలుసుకునేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా విద్యార్థినీయులు తమ నంబర్లను తెలుసుకునేందుకు పలు ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనా సకాలంలో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.. ఇక కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబందించి 203 మందికి గానూ 195 మంది విద్యార్థులు హాజరు అయ్యారు..కొంతమంది పరీక్షలకు సమయం అయిపోయిందని గైర్హాజరైనట్లు తెలుస్తోంది.. అలాగే నారాయణ కశాశాలలో 215 మంది విద్యార్థులకు గానూ 187 మంది హాజరై పరీక్షలకు హాజరయ్యారు..దీంతో 28 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయారు.. రెండు కేంద్రాలకు సంబందించి 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిసింది.. ఇక పరీక్ష హాలులో సిసి కెమెరాలను అమర్చడంతో పాటు విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించారు. మంచినీటి వసతిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆరోగ్య కార్యకర్తను కూడా నియమించారు. విద్యార్థులకు పరీక్షలు రాసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా బెంచీలను ఏర్పాటు చేసారు. జంబ్లింగ్ పద్దతి కింద ఈ సారి నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నారాయణ కళాశాలలో పరీక్షలు రాస్తున్నట్లు, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు నారాయణ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలను రాస్తున్నారు.. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు.. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన సచివాలయసిబ్బంది

**రుద్రవరం, మార్చి 1, ప్రభాతవార్త**

మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో సచివాలయ సిబ్బంది శనివారం పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలోని 16 గ్రామసచివాలయాల పరిధిలో 21 గ్రామపంచాయతీల నందు వృద్దులు, వికలాంగులు,వితంతువులు, ఒంటరిమహిళలతో కలిసి మొత్తం 6,192మంది ఉన్నారు. వీరిలో 5,729 మందికి శనివారం పెన్షన్లు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. తొలిరోజు 93శాతం పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వారు తెలిపారు.

## వడ్లరామాపురం గ్రామంలో ఎన్‌టిఆర్ నూతన పెన్షన్ పంపిణి

: టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పంపిణి

**ఆత్మకూరు,మార్చి01,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన లబ్దిదారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేసిన చరిత్ర టిడిపి ప్రభుత్వానికి దక్కిందని మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా నూతన పెన్షన్లు పంపిణి చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో గ్రామంలో పెన్షన్ వస్తూ మృతి చెందిన ఓ కుటుంబ పెద్ద ఆయన బార్య అయిన యతం రాజావేనమ్మ అనే మహిళకు 20 రోజులోనే నూతన పెన్షన్ మంజూరు చేసి రూ.4వేలు నగదు అందజేయడం జరిగిందని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గ అభివృది ్ధ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు శ్రీరామ్‌రెడ్డి(చిన్న), లింగస్వామి, అలిబాష, రామ్‌ప్రసాద్‌రెడ్డి, సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, బాస్కర్, సచివాలయ ఉదో ్యగులు, గ్రామ నాయకులు, పాల్గోన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ది -వీరభద్రగౌడ్

**ఆస్పరి,మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని అలూరు టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్రగౌడ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో



పంపిచన్ల పంపిణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా గ్రామ టిడిపి నాయకులు కింకా మధు, నట్టేప్పలు పూలమాలలు వేస్తు భాణాసంచా కాల్చుతు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరిగి వృద్దులకు, వికలాంగులకు పించన్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు ఉపయోగపడే విధంగా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఇది అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా రూపొందించారని, గ్రామాలలో ప్రజలు వలస పోకుండా నివారించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహిస్తున్నదని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలలో పెన్స్‌న్ పెంచుతామని, ఉచిత గ్యాస్, ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.గీతావాణి, పంచాయిఇతీ కార్యదర్శి కష్ణ, వీఆర్వో పులిశేఖర్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, ఎం.పి.టి.సి.రహీంతుల్లా,టిడిపి నాయకులు శాలిసాహెబ్, హోనుంతురెడ్డి, రాజకుమార్, యుగంధర్,మారెప్ప, ఎల్లప్ప, వీరేషష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే బడ్జెట్

**నంద్యాల హాస్పటల్,మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అకాంక్షలకు అద్దం పట్టేల ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచలనకు అనుగుణంగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూపొందించారని యూనివర్సల్ స్టూడెంట్ యూత్ యూనియన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ముద్దం నాగనవీన్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు గత అరాచక ప్రభుత్వం వలన రాష్ట్రం అంధకారంలో పడి అప్పుల ఊబిలో కూరుకు పోయిందని అటువంటి పరిస్థితిల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రవేశ పెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని, పేదలను పేదరికం నుండి బయటికి తెస్తుందని బడుగు బలమీన వర్గాలకు బలమైన వారు ఆర్థికంగా నిలదొక్కనేలా ఊతమిస్తుందని, రైతులకు సైతం ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బలహీన వర్గాలకు సమాజంలో సరైనా గుర్తింపును ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ప్రజలు అండగా నిలుస్తారని ఆయన తెలిపారు.

## యువకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

**కొత్తపల్లె, మార్చి 1, ప్రభాతవార్తః** కులం పేరుతో దూషించి దాడిచేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఓ యువకునిపై శనివారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ కేశవ తెలిపారు. పెద్దగుమ్మడాపురం గ్రామానికి చెందిన ఆశోక్ ఈనెల ఫిబ్రవరి 18న అదే గ్రామానికి చెందిన ఆటో శ్రీను బీడు పొలంలో మేకలు మేపుతుండగా అదే గ్రామానికిచెందిన వెంకటేశ్వర్‌రెడ్డి అనే యువకుడు ఆ పొలంలో మేకలు మేపవద్దంటూ కులం పేరుతో దూషించి దాడిచేశారని ఆశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసినట్లు ఆయన వివరించారు.

## లైసెన్స్ లేకుండా బండి నడిపితే రూ.10 వేలు జరిమాన

**కొత్తపల్లె, మార్చి 1, ప్రభాతవార్తః**



లైసెన్స్‌లు లేకుండా ద్విచక్ర వాహనాలునడిపతే రూ.10 వేలు జరిమాన విధిస్తామని ఎస్ఐ కేశవ అన్నారు. ఆయన శనివారం దుద్యాల గ్రామంలో కొత్త మోటార్ వాహనాల చట్టాలపై అవగాహన కల్పించారు. హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే రూ.1000లు జరిమాన తప్పదన్నారు. రోడ్డు భద్రత నియమాలపై పలు సూచనలుచేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృతంగా దాడులు

**కర్నూలు హాస్పిటల్, మార్చి 1, ప్రభాతవార్తః**



నాటుసారా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు. శనివారం రెండు వేరు వేరు ప్రాంతాల్లో నాటుసారా మరియు ఎక్సైజ్ నేరంల నిమిత్తం దాడులు చేయగా దొడ్డిపాడుకు చెందిన షకీర్ దస్తగిరి వద్ద 12 విస్కీ బాటిళ్లు కలిగి ఉండడం వల్ల అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. శ్యామలనగర్‌లో రామయ్య అనే వ్యక్తి వద్ద ఉన్న10 డిఫెన్స్ లిక్కర్ బాటిల్స్‌ను కలిగి ఉండడం వల్ల అతనిపై కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. అనంతరం బుధవారపేటలోని నాటుసారాకి సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సైలు నవీన్, రెహానా బేగం,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు విఆర్వోలకు పదోన్నతి

**కొత్తపల్లె, మార్చి 1, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం, శివపురం వీఆర్వోలు మౌలాలి, బాబుమియాలకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు వచ్చినట్లు తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. గత కొన్నిసంవత ్సరాలుగా మండలంలోని పలు గ్రామాలకు విఆర్వోలు అందించిన సేవలను బట్టి శనివారం తహశీల్దార్



కార్యాలయంలో వారికి ఘనసన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అన్నసత్రం ఆధ్వర్యంలో అన్నదానం

**వెల్దుర్తి,మార్చి1,ప్రభాతవార్త**

బ్రహ్మగుండ క్షేత్రంలో మహాశివరాత్రి సందర్బంగా ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో 3 రోజులు పాటు ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షులు కీరి ్తశేషులు తిరివీధి మధుసూధన్‌శెట్టి కుమారుడు ప్రస్తుత అధ్యక్షులు తిరివీధి అమర్‌నాథ్‌శెట్టి ఆధ్వర్యంలో భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యాహ్నం,రాత్రి అన్నదానం ఏర్పాటుచేసి వారే



స్వయంగా వడ్డించారు.ఇలా ప్రతి ఏడాది శివరాత్రి సమయంలో,కార్తీకమాసంలో అన్నదానం ఏర్పాటుచేయడంపై వారిని పలువురు ప్రముఖులు,అధికారులు అభినందించారు.ఈ కార ్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షులు తిరివీధి అమర్‌నాథ్‌శెట్టి ,కమిటీ సభ్యులు తిరివీధి శకుంతలమ్మ,సభ్యులు కె.చక్రపాణి,హిందుపురం సత్యనారాయణ, సుంకయ్య, సాయిశ్రీహరి, సాత్విక్,బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం...

– సారా వల్ల జీవితాలు ఛిద్రం...
– ఇస్వీలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్

**ఆదోనిలీగల్, మార్చి01, ప్రభాతవార్త;** నాటుసారా రహిత గ్రామంగా ఇస్వీ గ్రామాన్ని తీర్చిదిద్దుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్, గ్రామ సర్పంచ్ శ్యామల, పంచాయతీ కార్యదర్శి గోవిందు అన్నారు. ఈ మేరకు శనివారం నవోదయం 2.0లో భాగంగా ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇస్వీ గ్రామంలో ఎక్సైజ్



అధికారులు, పోలీసులు పర్యటించారు. గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు సారా వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతారన్నారు. సారా తయారీ, సరఫరా, అమ్మడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సారా వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయన్నారు. పోలీసు కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. ప్రజల్లో మార్పు రావాలని సూచించారు. ఎవరైనా సారా తయారీకి పాల్పడినా, అమ్మినా అలాంటి వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమేష్, ఎక్సైజ్ పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలు

–మొదటి,రెండో బహుమతులు దక్కించుకున్న అనంతపురం జిల్లా గార్లదిన్నె గ్రామ వృషభాలు...

**వెల్దుర్తి,మార్చి1,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండ పుణ్యక్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామ పెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, సిఎఫ్ఓ టి.హనుమంతరావు, ఆలయ ఇఓ ఆంజనేయులు



ఆధ్వర్యంలో శనివారం అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలు నిర్వహించారు.(సీనియర్ క్యాటగిరి విభాగం)ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన బండలాగుడు పోటీలను మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి పూజా కార్యక్రమాల అనంతరం బండపైకి ఎక్కి చెర్నకోలా తిపు ్పతూ ప్రారంభించారు.ఆయతో పాటు గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,ప్రథమ బహుమతి దాత యిద్దె ం వెంకటరమణ,తెలుగు యువత మండల అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,తెదేపా నాయకులు బండకు పూజలు చేసి పోటీలను ప్రారంభించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50,116లు అనంతపురం జిల్లా గార్లదిన్నె రమేష్ వృషభాలు గెలుచుకోగా(దాతలు యిద్దెం నాగప్ప కుమారుడు యిద్దెం వెంకటరమణ) ,రెండో బహుమతి రూ.40,116లు అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన కె.రామాంజనేయులు వృషభాలు(దాతలు మానవపాటి మదన్ గోపాల్‌రెడ్డి,రెవెన్యూ సర్వేయర్), వీరికి గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,బొమ్మనరమాకాంత్‌రెడ్డి యిద్దెం వెంకటరమణలు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఎఫ్ఓ టి.హనుమంతరావు,ఇఓ ఆంజేయులు,సిబ్బంది మద్దిలేటి,తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, నారాయణగౌడ్, రామచంద్రనాయుడు,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులకు ఇష్టారాజ్యంగా అనుమతులు

**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి**

రోజురోజుకు పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొస్తున్నాయని, వీటికి డిఎం అండ్ హెచ్ఓ ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తూ వాటి వ్యవహారాన్ని చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు ఆరోపించారు. ఆయన శనివారం సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ పేదప్రజలను ప్రైవేటు యాజమాన్యాలు మోసం చేస్తున్నాయన్నారు. వైద్యం రాని డాక్టర్లు వైద్యులుగా చెలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. నంద్యాలలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో ఒక డాక్టర్ తల్లికి ఒక కాలుకు ఫ్రాక్చర్ కాగా బాగా ఉన్న కాలుకు శస్త్రచికిత్స చేశారని చేశారన్నారు. ఏమి జరిగినా ఆసుపత్రులపై వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలు తావిస్తున్నదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అనుమతులు ఇవ్వడంతో పాటు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైద్యాధికారులు నిద్రమత్తు వీడి నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్దమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు, నాయకులు రవి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

– గడివేముల ట్రాఫిక్ సమస్యకు బైపాస్‌తో పరిష్కారం
– ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చొరవతో ట్రాఫిక్ సమస్యకు చెక్...

**గడివేముల, మార్చి01, ప్రభాతవార్త;** గడివేములలో ఎన్నో దశాబ్దాల నుంచి ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి చొరవతో మండల ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నిధులు విడుదల చేయించారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ



మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సీతారామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడివేముల బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా గడివేముల ట్రాఫిక్ సమస్య పరిష్కరించలేదన్నారు. మండలానికి శాశ్వతంగా పరిష్కారమయ్యే ట్రాఫిక్ సమస్యను, అలగనూరు రిజర్వాయర్ కట్ట సమస్య పరిష్కారం కావడంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు, మండల ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దేశం నారాయణరెడ్డి, గిరిబాబు, సుకుమా చారి, జయప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, షణ్ముఖరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, కంది శ్రీనివాసులు, అంగజాల శ్రీనివాస్‌యాదవ్, సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

– రూ.3కోట్లతో మండలంలో అభివృద్ధి పనులు

**గోనెగండ్ల మార్చి 1 ప్రభాతవార్త :** టీడీపీతోనే గ్రామాల అభివృది ్ధ సాధ్యం అని కులుమాల సర్పంచ్ బుడ్డన్న,మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు,చాంద్‌బాషా అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు కులుమాల గ్రామంలో బీసీ కాలనీలో శనివారం



రూ.15లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఇప్పటికి మూడు కోట్లు రూపాయలతో మండలంలో సీసీ రోడ్డు,డ్రైనేజిలు పనులు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల సమయంలో గ్రామంలో సీసీ రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ప్రతి వీధిలోని సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం గ్రామంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కులుమాల వీరస్వామి, మోహన్‌రెడ్డి,తిమ్మారెడ్డి,రాజేష్,చిన్ననేలటూరు హరికృష్ణ,నాగన్న,వెంకటేష్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాభోగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**గడివేముల, మార్చి01, ప్రభాతవార్త;** గడివేములలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయ హుండీని శనివారం ఆలయ ఈవో ఎల్.రామానుజన్, ఆలయ ఫెస్టివల్ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్ శర్మ ఆధ్వర్యంలో లెక్కించారు. ఇందులో హుండీ ద్వారా రూ.1,68,813, టికెట్ కలెక్షన్ ద్వారా రూ.99,960, కళ్యాణం చదివింపుల ద్వారా రూ.5,037, షాపుల కలెక్షన్ల ద్వారా రూ.30,250 వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో పనిచేసినప్పుడే గుర్తింపు

– మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కురువ జయరామ్

**ఆలూరు రూరల్, మార్చి1, ప్రభాతవార్త:** ప్రతి ఉదో ్యగి బాధ ్యతతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ జయరామ్, ఎంఈవో కోమలదేవి, చిరంజీవిరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక ఉమా కళ్యాణ మండపంలో ప్రభుత్వ మెయిన్ స్కూల్ ఉపాధ్యాయురాలు మంజులమ్మ పదవీ విరమణ కార్యక్రమం తెలుగు ఉపాధ్యాయులు బత్తిన మహాదేవమ్మ అధ్య క్షతన



నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పనిచేసి ఎంత మందినో ఉన్నతస్థాయికి ఎదిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మల్లమ్మ, ఎస్టీవో శ్రీనివాసులు, హెచ్ఎం సుజాత, ఎస్టీఎఫ్, యూటీఎఫ్ నాయకులు నాగరాజు, ఖాసీం, రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమీషనర్

**మాధవరం(మంత్రాలయం),మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఎక్సై ్జ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెక్‌పోస్ట్ వద్దఉన్న సిసికెమెరాల పనితీరును పరిశీలించారు.అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.రికార్డులు తనిఖీ చేశారు.అధికారులు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. అక్రమ మద్యం,మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల కోరిక

**కొలిమిగుండ్ల, మార్చి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని దండోరా కారా ్యలయంలో శనివారం అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నేత నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ



కోసం అనేక మంది యువకులు ప్రాణాలు అర్పించారని వారిని గుర్తు చేసుకోవడం మన జాతి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు, అంజి, ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎంఈ సర్వేతో చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు మహర్దశ

– జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అరుణ

**గోనెగండ్ల మార్చి 1 ప్రభాతవార్త :** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న ఎంఎస్‌ఎంఈ సర్వేకు ప్రతి చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు చెందిన యజమానులు సహకరించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అరుణ కోరారు.శనివారం గోనెగండ ్లలోని ఎంపీడీవో కార్యాలయం నందు సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వ్యాపారంకు సంబంధించిన ప్రతిషాపు,పరిశ్రమల నుంచి పూర్తి స్థాయిలో వివరాలను ప్రత్యేక యాప్ ద్వార నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సర్వే గత ఏడాది నవంబరు నెల 29 నుంచి ప్రారంభమైందని ఈనెల 15వ తేదిలోపు పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 56 శాతం మాత్రమే జరిగిందని,గోనెగండ్ల మండలంలో 30 శాతం పూర్తి అయిదని తెలిపారు.ఈనెల 15 వతేదిలోపు సర్వేను పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే టెండర్స్‌కు సంబందించిన ప్రక్రియలో వీరికి ప్రాధాన్యం ఉంటుందని ఇది వ్యాపారులకు ఎంతో మేలు కలుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి,కార్యదర్శి సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గోనెగండ్ల మార్చి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని శనివారం ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.267 మంది విద్యార్థులకు గాను 261 మంది విద్యార్థులు హాజరయినట్లు చీఫ్ సూపరెండెంట్ రవికుమార్ తెలిపారు.9 గంటలలోపు విద్యార్థులు పరీక్షా కేంద్రంకు హాజరయ్యారు.కొందరు సమయం దగ్గర పడుతుండటంతో పరుగు పరుగున పరీక్షా కేంద్రంకు వచ్చారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతంలో 144 సెక్షన్‌ను పోలీసులు విధించారు.

## ధ్వజావరోహణతో ముగిసిన యాగంటి బ్రహ్మోత్సవాలు

– వైభవంగా నాగవల్లి వసంతోత్సవం, తెప్పోత్సవం

**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో గత నెల 25వ తేది నుంచి శనివారం వరకు అత ్యంత వైభవంగా జరిగిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సాయంత్రం ధ్వజావరోహణతో ముగిశాయి. వరుసగా ఐదు రోజులపాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ



ఉమామహేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది ఎన్నో వ్యయప్రసాలకోర్చి ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం యాగంటి శివదీక్ష విరమణ అనంతరం ఆలయ సిబ్బంది, అర్చకస్వాముల ఆధ్వర్యంలో నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవ కార్యక్రమాలు అత ్యంత వైభవంగా జరిగాయి. సాయంత్రం ధ్వజావరోహణతో కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

# జిల్లాలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలో అవినీతికి తావు లేకుండా చేస్తాం

**: ప్రజల స్థిరాస్థులను భద్రపర్చడమే లక్ష్యం : నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ అధికారిణి జానకిదేవి**



**ఆత్మకూరు,మార్చి01,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలో అవినీతికి తావులేకుండా ప్రజల స్థిరాస్తులను భద్ర పర్చడమే ముఖ్య లక్ష్యమని నంద్యాల జిల్లా సబ్ రిజిస్ట్రేషన్, స్టాంప్ అధికారిణి జానకిదేవి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన మిని ఫార్కును తలపించే విదంగా రిజిస్ట్రేషన్‌శాఖకు వచ్చే ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా డాక్యుమెంటేషన్ రైటర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలసి ఆహ్లదకరమైన వాతవరణం ఏర్పాటు చేయడం పట్ల హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిణిని ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ అధికారి అబ్దుల్ కరీం బాష పూలపుష్పంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొత్తం 13 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలో ప్రజల స్థిరాస్తులను భద్ర పరిచి రికార్డు గదులను ఆదునికరణతో అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయలో జరిగే రిజిస్ట్రేషన్‌లలో లింకు డాక్యుమెంటేషన్ తప్పని సరిగ్గా ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా రిజిస్ట్రేషన్‌లు కొనసాగిస్తే సంబందించిన అధికారులపై చర్యలు తీసుకోక తప్పదన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్‌లకు తావులేకుండా జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలతో రిజిస్ట్రేషన్‌లు కొనసాగిస్తామని వివరించారు. రీసర్వేలో జరిగిన కొన్ని తపిదాలను దృష్టిలో ఉంచుకోని సర్వేసు రికార్డుల ప్రకారంగా ఈనామ్ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు కొన్నింటికి అనుమతులు ఉన్నాయని మీడియా సమక్షంలో తెలిపారు. మరి కొని ఈనామ్ భూములకు జిల్లా అధికారులు ఆదేశాలు ఇస్తే రిజిస్ట్రేషన్‌లు చేసే విదంగా చొరవ తీసుకుంటామని తెలియజేశారు. ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాని త్వరలోనే ప్రభుత్వం నిధులు కేటాయిస్తే నూతన భవనం నిర్మించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. అందరు కలసి కట్టుగా ఉండి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం శుభ పరిణామని అన్నారు. అనంతరం వివిద రకాల పండ్ల మొక్కలు నాటి ప్రకృతి పర్యావరణంపై అవగాహన కల్పించారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిణిని మార్యద పూర్వకంగా పూలపుష్పంతో కలసి శాలువతో ఘనంగా సత్కరించారు. డాక్యుమెంటేషన్ రైటర్లు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపాలిటీ పనితీరుపై మంత్రి లోకేష్ కు మెమోరాండం

**: లోకేష్ కు మున్సిపాలిటీపై పూర్తి సమాచారం ఇచ్చిన తులసి రెడ్డి**

**నంద్యాల, మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారలోకేష్‌కు నంద్యాల మున్సుపాల్టిలో జరుగుతున్న తీరు తెన్నల గురించి పూర్తి సమాచారముతో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టరు తులశిరెడ్డి అందించగా స్పందించిన మంత్రి మున్సుపాల్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారని తులశిరెడ్డి చెప్పారు. శనివారము రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ కర్నూలు జిల్లాలోని మంత్రాలయం పర్యటకు రావడము జరిగింది. దీనితో రాష్ట్ర మార్క్యెఫెడ్ డైరెక్టర్లు లాయరు తులశిరెడ్డి మంత్రి లోకేస్‌ను కలిసి ఇక్కడ జరుగుతున్న తీరు తెన్నలగురించి వివరించారు.లోకేస్ యన్టఇఅర భరోసా పించనుల పంపిణీకి మంత్రాలయంకు రావడముతో అయనను కలిసి వివరాలు ఇచ్చామన్నారు. నంద్యాల మున్సుపాల్టిలో ఐదు సంవత్సరాలుగా జరిగిన దోపిడి ప్రస్తుము జరుగుతున్న పరిమానాలు మార్కెట్ యార్డు లో గుడువు ముగిసినా శిల్పా కుటుంబమునిర్వహించే శిల్పా సహకార శిల్పా మహిళా బ్యాంకు,శిల్పా రైతు సహకారపై పూర్తి అదారాలతో మెమోరాండం అంద చేశామన్నారు.ప్రదానంగా మున్సుపాల్టిలో జరిగిన దోపిడి మార్కెట్ యార్డులో శిల్పా కుటుంబము గడువు ముగిసినా ఖాళీ చేయ్యకుండా ఉన్నా అదికారులు పట్టించుకోవడము లేదని పూర్తి అదారాలతో సహా మంత్రికి పూర్తి సమాచారమును అందించామన్నారు. దానితో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రిచెప్పారని తులశిరెడ్డి చెప్పారు.

## వైభవంగా తిక్కరప్ప తాత ఉరుసు వేడుకలు

**పెద్దకడుబూరు,మార్చి 1,ప్రభాతవార్త**

మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో వెలసిన శ్రీ తిక్కరప్ప తాత ఉరుసు వేడుకలు శుక్రవారం వేలాది మంది భక్తుల మధ్య వైభవంగా జరుపుకున్నారు. దర్గాలో జుబేర్ సాహెబ్ తాత ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఉదయం నుండి భక్తులు తాత సమాధి వద్ద ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి,మూలింటి మూకరెడ్డి,తోవి ఈరన్న,పెద్ద హనుమంతు, వైస్ సర్పంచ్ నాగరాజు,హనుమంతు, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు జె.హొసళ్లిలో రథోత్సవం

**హాలహర్వి, మార్చి01, ప్రభాతవార్త;** మండలంలోని జె.హొసళ్లి గ్రామంలో ఆదివారం శ్రీ పట్టదస్వామి రథోత్స వం ఉత్స వాలు ఘనంగా జరగనున్నాయి. ఉత్స వాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, నందికోలు, ఖడ్గ ప్రదర్శన, పల్లకిసేవ తదితర సాంస్కృతిక సాంప్రదాయ పూజలు నిర్వహిస్తారు. అనంతరం పట్టదస్వామి పీఠాధిపతి శ్రీశంభులింగస్వామి రథోత్స వానికి పూజలు చేస్తారు. బభ్రుల జైజై ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదులుతాయి. ఎదురు బసవన్న గుడి వరకు రథాన్ని లాగి అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగుతారు.

**– నేడు సామూహిక వివాహాలు :** మండలంలోని జె.హొసళ్లి గ్రామంలో ఆదివారం శ్రీ పట్టదస్వామి పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి వారి ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వీరేష్, సోమన్నలు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## సిఎం చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాకారం..!

**– తెదేపా రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి**



**ఆలూరు,మార్చి 1,ప్రభాతవార్త :** స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి,మండల కన్వీనర్ తిప్పయ్య,బిజెపి నాయకులు చిదానందలు అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద లోని బిసి కాలనీ,బుడగజంగం కాలనీ,ఎస్‌టి కాలనీల్లో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో సువర్ణ పాలనను అందిస్తూ దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా అందించని భారీ మొత్తంలో ఎన్‌టిఆర్ సామాజిక పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లక్ష్మన్న,మల్లికార్జున,తెదేపా సోషల్ మీడియా ఇంచార్జ్ ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కర్నూలు విద్య, మార్చి 1, ప్రభాతవార్తః**

క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు)లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా క్లస్టర్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. 1971 నుండి చదివిన పలువురు విద్యార్థులు పాల్గొని కళాశాల సమస్యల పరిష్కారంలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామి ఇచ్చారు. ప్రిన్సిపాల్ ఎం ఇందిరా శాంతి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆర్థికంగా, వస్తురూపకంగా సలహారూపకంగా తోడ్పాటును అందించి సహకరించాలని కోరారు. వైస్ ఛాన్సులర్ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో నూతనంగా నిర్మించి రూసా భవనాలకు కళాశాల ప్రముఖ వ్యవస్థాపక సభ్యులైన ముఖ్య దాత పేలాల కొండయ్య పేరును మహిళా హాస్టల్‌కు వారి సతీమణి పేరును పెడతామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ డా.కెజె మల్లిఖార్జున, పూర్వవిద్యార్థులు పేలాల ప్రేమ్‌కుమార్, శివశంకర్‌రెడ్డి, మన్సూర్ రహమాన్, వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్ ఎ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహశీలుదారు

**కోవెలకుంట్ల, మార్చి 1,ప్రభాతవార్త**



ఇంటరు పరీక్ష కేంద్రాలను తహశీలుదారు పవన్‌కుమారురెడ్డి శనివారము పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా శనివారము నుండి ఇంటరు పరిక్షలు ప్రారంభము అయ్యాయి. అందులో బాగంగా కోవెలకుంట్ల ప్రభుత్వం జూనియర్ కాలేజిలో జరుగుతున్న ఇంటరు మొదటి సంవత్సరము పరీక్ష కేంద్రాన్నితహశీలుదారు పవన్‌కుమారు రెడ్డి పరిశీలించారు

## 25వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కొత్తపల్లె, మార్చి 1, ప్రభాతవార్తః** మండల పరిధిలోని గోకవరం గ్రామంలో గిరిపుత్రుల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసి భక్త కన్నప్ప గురుకులం 25వ వార్షికోత్ స వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవాసా కమిటీ అధ్యక్షుడు కోట్ల ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రఘురాములు తెలిపారు. గోకవరం గ్రామానికి జి పుల్లారెడ్డి ఆ ప్రాంతంలో చెంచు గిరిజనులను విద్యావంతులను చేసేందుకు గ్రామంలో భక్త కన్నప్ప గురుకులం నిర్మించారన్నారు. ఈఅవాసాన్ని దాతల సహకారంతో దినదినాభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా నేడు 25వ వార్షికోత్ స వ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక దృక్పదం కలిగినటువంటి వారందరు ఈకార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు.

## దుర్గా సమేత భోగేశ్వరస్వామికి అవబృంద స్నానం

**– ఘనంగా వసంతోత్సవం, పారువేట, గ్రామోత్సవం**



**గడివేముల, మార్చి01, ప్రభాతవార్త;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో చివరి రోజైన శనివారం నాడు ఉత్సవ విగ్రహాలను ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారికి అవబృంద స్నానం (చక్రస్నానం), తిరుమంజనం, నాకబలి కార్యక్రమం నిర్వహించారు. అవబృందం స్నానం కార్యక్రమంలో స్థానిక దుర్గా భోగేశ్వరస్వామి ప్రధాన పుష్కరిణిలో అర్చకులు శ్యాంసుందరశర్మ ఆధ్వర్యంలో భక్తులు, యువకుల నడుమ స్వామి అవబృంద స్నానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వసంతోత్స వం కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉత్సా మంగా వసంతోత్స వం కార్యక్రమంలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. స్వామివారికి తిరుమంజనం, దీప ధూప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారువేట, గ్రామోత్స వంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధరశర్మల ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గడిగరేవుల గ్రామంకు ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శనివారం నాటితో శ్రీ దుర్గాసమేత భోగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు ముగిశాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎల్.రామానుజన్, ఆలయ ఫెస్టివల్ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ అర్చకులు శ్యామ్‌సుందరశర్మ, గిరిధర్ శర్మ, ధర్మకర్తలు, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**–ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**కల్లూరు, మార్చి 1, ప్రభాతవార్తః** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా శరన్ నగర్‌లో సుంకులమ్మగుడి వద్ద పెన్షన్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి విచ్చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మా కూటమి ప్రభుత్వంలో ఖచ్చితంగా ఒకటవతేదినే పెన్షన్ పంపిణి చేయడం జరుగుతుందని వితంతువులు, వృద్దులు, వికలాంగులు అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం శరీన్ నగర్‌లోని ఠాగూర్ విద్యానికేతన్ హైస్కూల్ అన్‌వల్ డే సెలబ్రేషన్‌లో భాగంగా ముఖ్యఅతిధులుగా హాజరయి అక్కడ జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన వారికి మెమోంటోలు ఇచ్చి అభినందించారు. ఈకార్యక్రమంలో టిడిపి యువనాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కె పార్వతమ్మ, 31వ వార్డు ఇంచార్జ్ శైలజా, ఎంఈఓ శ్రీనివాసులు, స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా

**–ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్తః** ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డమండలంలోని అహోబిలంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈవేదికలో ఆళ్లగడ్డ మండల ప్రజలు వారి సమస్యలను వినతి పత్రాల ద్వారా ఎమ్మెల్యేకు అందించారు. ఆమె వినతిపత్రాలను సంబంధిత అధికారులకు అందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజలెవరు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇళ్లస్థలాలు లేనివారు అర్హులై ఉండి పింఛన్‌లు రానివారు ఇల్లులేనివారు ఆళ్లగడ్డ తాలూకలో ఉండకుండా చూసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరికి పార్టీలకతీతంగా పథకాలు అందిస్తామన్నారు. ప్రజలు పార్టీలకతీతంగా ఏవరైనా వచ్చి పనులు చేయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## అహోబిలంలో నూతన గరుడ విగ్రహం అవిష్కరణ



**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్తః** అహోబిలంలో నూతన విగ్రహాన్ని శనివారం శ్రీ అహోబిల మఠం 46వ పిఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీరంగనాథ యాతింద్ర మహాదేశికలు పూజ చేసి అవిష్కరించారు. ఈగరుడ విగ్రహాన్ని ఆళ్లగడ్డకు చెందిన యోగా టీచర్ ఎర్రం వెంకటాద్రి,, ఎర్రం భాగ్యలక్ష్మీ ్మల సహకారంతో ఏర్పాటుచేశామని ప్రధాన అర్చకులు తెలిపారు. అహోబిలం దేవ స్థానం ప్రధాన అర్చకులు కిదాంబి వేణుగోపాలచార్యులు, మనియార్ సౌమ్యనారాయణ, మనియార్ మదుసూదన్, జనరల్ మేనేజర్ మురళీధరన్ విద్యుత్‌శాఖ ఏడి రవికాంత్‌చౌదరి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవాలి



**దేవనకొండ,మార్చి 1,ప్రభాతవార్త :** దేవనకొండ మండల అభివృద్దికి,విద్యార్థుల భవిష్యత్తుకు డివీఎంసి సభ్యులు కాకర్ల శాంతికుమార్ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శనివారం కర్నూలు జిల్లాలోని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం విచ్చేసిన ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను డివీఎంసి సభ్యులు కాకర్ల శాంతి కుమార్ కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో అతిపెద్ద మండలం దేవనకొండ మండలం అని చాలా దశాబ్దాలుగా అన్ని రకాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్న మండలమని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మండలంలో కూడ మీరు పాదయాత్ర చేశారని ఇక్కడి పరిస్థితులు బాగా తెలుసునని ఈ మండలం అన్ని రకాలుగా అన్యాయానికి గురైందని మండల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,డిఎన్‌టి హాస్టల్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన మంత్రి నారా లోకేష్ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ర్యాంకులు సాధించి కళాశాల గౌరవాన్ని నిలబెట్టారు



**కర్నూలు హాస్పిటల్, మార్చి1, ప్రభాతవార్తః** జనరల్ సర్జరీ పిజిలు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పరీక్షల్లో రాష్ట్ర ఫస్ట్, సెకండ్ ర్యాంకులు కైసం చేసుకొని కర్నూలు మెడికల్ కళాశాల జనరల్ సర్జరీ పీజి విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ పేర్కొన్నారు. డిసెంబర్/జనవరి 2025లో జరిగిన పీజీ వైద్యవిద్యార్థుల ఫరీక్ష ఫలితాలను ఎన్టీఆర్ యూనివర్శిటి అఫ్ హెల్త్ సైన్‌సెస్ విజయవాడ ఫలితాలను విడుదల చేశారు. ఈఫలితాల్లో రాష్ట్ర టాపర్‌గా డా.డి.విష్ణు శ్రీకర్‌రెడ్డి 800 మార్కులకు 613 మార్కులు సాధించారు. స్టేట్ సెకండ్ టాపర్‌గా డా.ఏ.తేజశ్వర్‌రెడ్డి 800 మార్కులకు 610 మార్కులు సాధించారు. థర్డ్ ర్యాంకు వెంకట శివనాగ జ్యోతి 602 మార్కులు సాధించి మొదటి మూడు ర్యాంకులను సాధించడం ఒక రికార్డుని జనరల్ సర్జరీ ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డా.పి హరిచరణ్ తెలిపారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, సూపరిటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అభినందించారు. కార్యక్రమంలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డా.పి హరిచరణ్, ప్రొఫెసర్లు డా.రామకృష్ణ నాయక్, డా.కోటిరెడ్డి, డా.చక్రవర్తి, డా.మాధవి, డా.శ్యామల, డా.జయరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ సాధ్యం



**హొళగుంద మార్చి01, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ పంపావతి అన్నారు మీ సందర్భంగా శనివారం పింఛను పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు హొళగుంద గ్రామంలో పింఛన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దిడ్డి వెంకటేష్ ఎర్రి స్వామి మంగలి వెంకటేష్ . తిప్పన్నా ఆంజనేయులు అలాగే సచివాలయ సిబ్బంది పాల్గొని పింఛన్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం.. సూపర్ సిక్స్ లో భాగంగా... రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్న. అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడాలని. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు ఈ బడ్జెట్లో అన్ని వర్గాలకు నిధులు కేటాయించి. శభాష్ అనిపించుకున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని లోటు బడ్జెట్లో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందివాలన్నా మన ముఖ్యమంత్రి కే సాధ్యమని నాయకులు తెలియజేశారు

## విజ్ఞాన శాస్త్రవేత్తల అగ్ర గన్యుడు సివి రామన్,

**హొళగుంద మార్చి01, ప్రభాతవార్త :** విజ్ఞాన శాస్త్రవేత్తల అగ్ర గన్యుడు సివి రామన్ అని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ ఎస్ హెచ్ జి, వరలక్ష్మి ఎస్ హెచ్ జి. ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్లో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్స వం భారతదేశంలో ప్రతి సంవత్స రం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని గుర్తు చేశారు, భారతీయులకు నోబుల్ బహుమతి రావడం అనేది కలగానే మిగిలి ఉండేది అలాంటిది సివి రామన్ సరికొత్త చరిత్రను సృష్టించాడు భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి రావడం గర్వించదగ్గ విషయం అన్నారు మన భారతదేశం నుండి ఇతర దేశాలకు పరిశోధన కోసం వెళ్లాలని ఆలోచన సివి రామన్ తిరిగిరాచారని ఇతర దేశాల వాళ్లు మనదేశంలో కూడా సివి రామన్ లాంటి వ్యక్తులు ఉన్నారని గుర్తించడం జరిగిందన్నారు అవసరమైతే భారతదేశానికి మేము కూడా పరిశోధన కోసం వెళ్లవలసి వస్తుందని చర్చించుకోవడం జరిగిందన్నారు. గుర్తు చేశారు సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్యలు సైన్స్ ప్రాజెక్ట లు విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించారు కిరణజన్య సంయోగ క్రియ అంటే ఏమిటి, వ్యవసాయ శోపనాలు, గుండె ఏ విధంగా కొట్టుకుంటుంది, నీటి కాలుష్యం వంటి విషయాలు తెలియజేశారు సీజనల్ హాస్టల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిరాంలో మంట లేకుండా వంట పోటీలు



**పాణ్యం మార్చి01, ప్రభాతవార్త :** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో సిగ్మా 14వ జాతీయ స్థాయి సాంకేతిక సమ్మేళనం రెండవ రోజులో భాగంగా మంట లేకుండా వంట పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 79 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలో విద్యార్థులు ప్రదర్శించిన వంటలు అమోఘంగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2000 ద్వితీయ బహుమతి రూ. 1500, తృతీయ బహుమతి రూ.1000 రూపాయలు అందజేశారు. ఈ సమ్మేళనంలో విద్యార్థులు సొంతంగా స్టాల్స్ ను ఏర్పాటు చేసి రెండు రోజులపాటు సొంతంగా 20 వ్యాపార స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్ల ద్వారా తమ వ్యాపార ఆలోచనలను ప్రదర్శించి పరిశ్రమ నిపుణుల అభిప్రాయాలు సేకరించారు. విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలు పరిశోధ నాత్మక ఆలోచనలు, వ్యాపార ఆలోచనల పై ప్రేరణ కలిగించేందుకు ఈ సదస్సులు దోహదపడిందని తెలిపారు.ఈ సమ్మేళనం విద్యార్థులకు ఒక విశిష్ట వేదికను అందించడమే కాకుండా, వారి సాంకేతిక నైపుణ్యాలను, సృజనాత్మకతను మరియు నాయకత్వ లక్షణాలను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని కల్పించిందని కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతిరాముడు, ఎండి శివరాం పేర్కొన్నారు. "ఎమ్మినెన్స్" అనే థీమ్‌తో రూపుదిద్దుకున్న ఈ ఏడాది సమ్మేళనం, నూతన ఆవిష్కరణలు, పరిశోధన అభివృద్ధికి ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఆర్ జి యం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు సమ్మేళనం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డాక్టర్ వై. మల్లికార్జునరావు, మరియు డాక్టర్ బి. శేషయ్య, డా. జి. సౌమ్య , డా. బి. హరి తఅధ్యాపకులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాలుగా త్రాగునీరు లేదు ఇప్పటికైనా కనికరించండి మహాప్రభు

**: ఎంపీడీవోను వేడుకున్న ఎస్సీ కాలనీ మహిళలు**



**చిప్పగిరి, మార్చి, 01, ప్రభాత వార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి ఎస్సీ కాలనీ, కొండా గిరి కాలనీలో 10 సంవత్స రాలగా త్రాగే మంచినీరు లేదని, ఇప్పటికైనా కనికరించి త్రాగునీరు ఇవ్వండి మహా ప్రభు అంటూ ఆ కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ ను కోరారు. శనివారం ఎస్సీ కాలనీ, కొండా గిరి, మహిళలు తిక్క స్వామి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయాన్ని చేరుకొని వినతి పత్రం అందించి త్రాగలేరు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రమైన చిప్పగిరి లో ఎస్సీ కాలనీ కొండగిరి వైపు పది సంవత్స రాలకు పైగా త్రాగునీరు రావడంలేదని, తమకు దేచెరువు ఉప్పు నీరే గతి అని, ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. చిప్పగిరి ఆంజనేయస్వామి హనుమంతరాయన గుడి దగ్గర నుండి వాల్ ఏర్పాటు చేసి తమ కాలనీలకు నీళ్లు వదిలితే మంచినీరు వస్తాయని అధికారులు దయా కనికరం ఉంచి త్రాగు నీరు విడుదల చేయాలని కోరారు. దీంతో స్పందించిన అలా బకాస్ ఆర్డబ్ల్యూ ఎస్ జె ఈ తో మాట్లాడి ప్రత్యేకమైన వాళ్లను ఏర్పాటు చేయించి త్రాగునీరు కచ్చితంగా వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఎస్సీ కాలనీవాసులు కొందరు మాట్లాడుతూ, నీటి సమస్య తాండవం ఆడుతుందని వాళ్ల ఏర్పాటుకు కాలనీవాసులంతా చందాల రూపంలో వేసుకొని సహకరిస్తామని ఎంపీడీవోకు తెలియజేశారు. కచ్చితంగా వాళ్ళు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సత్తన్న, తిక్క స్వామి, గోవిందరాజులు, మహిళలు తదితరు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురుషులతో పాటు అడపిల్లలు కూడా అన్ని రంగాల్లో రానించాలి



**కోవెలకుంట్ల, మార్చి 1,ప్రభాతవార్త :** బాలురతో పాటు అడపిల్లలు కూడా అన్ని రంగాల్లో సమానముగా ముందుకురావాలని గ్రామీణ ప్రాంతాలో ఇంకా అవగాణ అవసరమని యస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. అనంతర్ జాతీయ మహిళా దినోత్స వము ఈ నెల 8వ తేదిన ఉన్నందుకు జిల్లా యస్ఐ, డియస్‌పి, సిఐల అదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల్లో బాలికలకు అవగాహణ కార్యక్రమము యస్ఐ మల్లికార్జునరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భమము అయన మాట్లాడుతూ బాలురతో పాటు బాలికలు చట్టము గురించి పూర్తి అవగామణ కలిగి ఉండాలని చెప్పారు. ముఖ్యంగా ప్రస్తుతము సమాజము జరుగుతున ఏన తీరు తెన్నలను పూర్తి తెలుసుకోవాలని చెప్పారు. పోలీసుల విదులు, వాటిని సంబందించిన సెక్షన్‌లను కూడా తెలుసుకోవాలని చెప్పారు.

## ఎస్‌సి వర్గీకరణ సాధనే ధ్యేయంగా పోరాటాలు కొనసాగిస్తాం

**– జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ**

**ఆలూరు,మార్చి 1,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణ సాధనే ధ్యేయంగా పోరాటాలు కొనసాగిస్తామని జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు ముత్యాల గాలిలింగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినాన్ని పురస్కరించుకుని విప్లవ జోహార్లను అర్పిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ అసువులు బాసిన మాదిగ ముద్దుబిడ్డల త్యాగఫలం ఎంతో గొప్పదన్నారు. అమరులైన వారి ఆశయాలు ఎప్పటికీ వృధాకాకుండ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అడుగు జాడల్లో నడుస్తూ ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేవరకు పోరాడుతామని ఆయన పిలుపునిచ్చారు. కావున మాదిగ సోదరులు ఐకమత్యంగా కలిసికట్టుగా ఉండి ఎస్‌సి వర్గీకరణ సాధించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి నాయకులు సుధాకర్,ఎంపిటిసి మల్లికార్జున,గంగాధర,ఉచ్చిరంగ తదితరులు పాల్గొన్నారు.



# మహిళాసాధికారతకు.. పెద్దపీట

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నాయని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాలమేరకు మహిళాసాధికారికతపై వారంరోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నంద్యాలపట్టణంలోని ఇండోర్‌స్టేడియం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, ఎఎస్‌పి మందజావలిఆల్పెన్‌స, స్త్రీశిసుసంక్షేమశాఖ పిడి లీలావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆడబిడ్డ పుట్టగానే బిడ్డను అభినందిస్తూ బిడ్డ పేరున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. గతంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తు చేసుకోవాలన్నారు. అన్ని ఇబ్బందులను అధిగమించి స్వశక్తితో ఉన్నతస్థాయికి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒక స్త్రీ పారిశ్రామిక వేత్త అయితే వేలాది మంది మహిళలను ఆర్థికాభివృద్ధి సాధించేలా చేయవచ్చునని సూచించారు. స్త్రీపురుష తేడా లేకుండ పిల్లలను బాగా చదివించి ఉన్నతశిఖరాలకు చేర్చాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. అనంతరం ఇండోర్‌స్టేడియంలో కలెక్టరు మొక్కలు నాటారు. అడిషనల్ ఎస్పి మందజావలిఇ ఆల్పెన్స్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సమాజంలో వారికి వారు ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, సిపిఓ



వేణుగోపాల్, భూగర్భజలశాఖ డిడి రఘురాం, ఆర్‌టిసి ఆర్‌ఎం రజియా సుల్తానా, సాంఘికసంక్షేమ శాఖ డిడి చింతామణి, పశుసంవర్థకశాఖ అధికారి గోవిందనాయక్, తదితరులు పాల్గొన్నారు.

**మెప్పుకోసం మోకాళ్లపై నిలబెడతారా?**
అంతర్జాతీయ మహిళాదినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని నంద్యాలలో శనివారం నిర్వహించిన ర్యాలీ సందర్భంగా జిల్లా సర్వోన్నత అధికారి మెప్పుకోసం బాలికలను మోకాళ్లపై కూర్చొబెట్టడం పలువిమర్శలకు దారి తీసింది. బాలల హక్కులను కాపాడవలసిన అధికారులే మండుటెండలో నడిరోడ్డుపై పిల్లలను మోకాళ్లపై కూర్చొబెట్టి ఫోటోలు దిగడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఐసిడిఎస్ ఆధర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండుటెండలో బాలికలు పలు ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై బాలికలను మోకాళ్లపై ఎండలో కూర్చొబెట్టడానికి ఎవరు అనుమతి ఇచ్చారో అధికారులకే తెలియాలి. పిల్లలను పిలిచి మండుటెండలో కూర్చొబెట్టడాన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రజలు నివ్వెరపోయారు. ఇలాంటివి పునరావృతం కాకుండ బాధ్యులపై జిల్లా కలెక్టరు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఆసుపత్రిలో.. అపరిచితుల హవా..!

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూల్ నందు మునుపున్న చేసిన అవినీతి బీజాలు ఇప్పటికీ ప్రవహిస్తూ ఉన్నాయి ఆసుపత్రి నందు కొందరు వ్యక్తులు ఎటువంటి నియామకం లేకుండా ఆసుపత్రి నందు కొందరికి వినామీలుగా పనిచేస్తూ రికార్డులు చెక్కులు పరిశీలకులుగా కోవర్ట్ పనిచేస్తూ ఏదేచ్ఛగా కుర్చీల్లో కూర్చుని మిగిలిన ఉద్యోగులను శాసిస్తూ భయభ్రాంతులకు గురిచేసి చేస్తూ అవినీతికి నిలయంగా నిలువెత్తు సాక్ష్యాలుగా ఉన్నారు అప్పట్లో ఎం ఆర్ టి నందు దొంగ సర్టిఫికెట్లు ఇచ్చారని దానిపై అక్కడున్న వారందరినీ 107 మందిలో పాటు తొలగించుట జరిగింది కానీ ఇతని అక్కడున్న అధికారులు అనధికారంగా అక్రమ వసూళ్లకు వాడుకుంటూ పనిచేయించుకుంటున్నారు ఉద్యోగం లేకున్నా అక్కడ పనిచేసే హక్కు ఎక్కడిది ఎవరైనా అలా చేయవచ్చా జి జి హెచ్ లో మాత్రం ఇది సాధ్యం అతనికి సాధ్యం అతనికి మరి పారితోషకం ఎవరు ఇస్తున్నారు అక్రమార్కులు అక్రమార్జన నే ఈ అపరిచిత ఉద్యోగి అధికారుల వద్ద ఫైళ్లపై సంతకాలు చేయించడం ఓపి 41 నందు సదరంలో పనిచేయించడం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంఆర్పి లో మరణ ధ్రువీకరణ పత్రాలు సరి చేయించడం కొందరు సహాయకులకు



బినామీలుగా ఉన్న అధికారులకు అతన్ని ఏమి చేయలేకున్నారు ఇందులో మరికొందరు ఉద్యోగులు మమ్మల్ని తీసేశారు మేము బ్రతకలేకున్నాము ఇతని లాగా మేము ఏ పనైనా చేస్తాము మాకు ఏదన్న పని చూపించండి అని వాపోతున్నారు

## ఆర్థిక కష్టాలు ఉన్నా హామిలు అమలు చేసే దిశలో ముందుకెళ్తున్నాం

**– మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, మార్చి 1, ప్రభాతవార్తః** రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికి ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి స్వయంగా పించన్లు అందజేశారు. పింఛన్ల పంపిణిలో ఏమైనా ఇబ్బందులున్నాయా అని ఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మం త్రి టీజీ భరత్ మాట్లాఉతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగింది ఏమిలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టెందుకు కృషిచేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామిలు ఒక్కొక్కటి అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామన్నారు. దేశ విదేశాల్లో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూసే పరిస్థితి కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలుచేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు కష్టపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వలక్ష్యం

**– ఎంఎల్ఏ జయసూర్య**



**పగిడ్యాల, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ జయసూర్య అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ముందుగా మండలం లోని నెహ్రూనగంలో ఎంఎల్ఏ జయసూర్య వృద్దాప్యఫించన్ పంపిణీ చేశారు. వృద్ధువద్ద కూర్చొని అమెకు ఫించన్ పంపిణీ చేసి యోగశేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జయసూర్య మాట్లాడుతూ ప్రజాక్షేత్రం నుండి ప్రజలనుండి విజ్ఞప్తులు వస్తున్నాయనీ రాష్ట్రలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని అధికారుల సమన్వయంతో మమేకమౌతు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ సుమిత్రమ్మ, సిడిపిఓ కోటేశ్వరమ్మ, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం కళావతి టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరరెడ్డి, బొగ్గుల దామోదరరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, లక్ష్మాపురం మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, మద్దిలేటి గౌదు,నెహ్రూనగర్ టిడిపి నాయకులు లోకానందరెడ్డి, సిరిగిరి శ్రీనాథ్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటరు మొదటి సంవత్సర పరీక్షలుకు 595మంది గైర్హుజరు

**నంద్యాల, మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటరు మీడియట్ పరీక్షలు శనివారము నుండి ప్రారంభము కావడము జరిగింది. అందులో బాగంగా శనివారము మొదటి సంవత్సరము పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా 595 మంది విద్యార్థులు గైర్హజరు అయ్యారని నిర్వాహకులు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 16174 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా ఇందులో మొదటి రోజునే 595 మంది విద్యార్థులు గైర్హజరు అయ్యారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,మార్చి 1,ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ఇంచార్జ్ వీరభద్రగౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,నాయకులు కిష్టప్ప,నరసప్ప,ఉగాది రాము,రామాంజి,అంజినేయ తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిలో భక్తిశ్రద్ధలతో.. శివదీక్ష విరమణ

**- దీక్ష విరమించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**
**- దీక్ష విరమణలో పాల్గొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:** మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శనివారం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. మండల, అర్థ మండల శివదీక్ష చేపట్టిన శివస్వాములు తమ సమీపంలోని ఆలయాల్లో ఇరుముడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి సన్నిధిలో ఇరుముడి దించి మాలవిసర్జనచేసి శివదీక్ష విరమించారు. పాతపాడు గ్రామ ముఖద్వారం పాదయాత్రగా వచ్చిన శివస్వామి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఆలయ ఈవో బి.చంద్రుడు మేళతాళాలతో ఎదురెగి ఆలయ సాంప్రదాయరీతిలో వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ వారి తనయుడు కాటసాని శివనరసింహారెడ్డిలు హోమంలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష విరమణ చేసేందుక విచ్చేసిన శివస్వాములకు వారి కుటుంబ సభ్యులకు, భక్తులకు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రంలో అన్నదాన వితరణ గావించారు. ఈ కార్య క్రమంలో నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి, ట్రెజరర్ వై.రామారెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

**దీక్ష విరమణలో పాల్గొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి :** యాగంటి ఉమామహేశ్వర దీక్ష విరమణ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెలే య్ కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షతో ప్రతి ఏటా శివదీక్ష పాటిస్తున్నారన్నారు. కాటసాని కుటుంబ హయాంలోనే యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి జరిగిందన్నారు.



## పెన్షన్ పంపిణిలో ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు. మార్చి01 ప్రభాత వార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని 26వ వార్డులో పెన్షన్ లబ్ధిదారులకు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడి అక్కడ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ పేదలందరికీ టిడికో గృహాలు అందించడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగిలిన శాతాన్ని పూర్తి చేస్తామని, వీవర్స్ కాలనీలోని ఉన్న మొత్తం ఎనిమిది లైనులకు సీసీ రోడ్డు ఏర్పాటుకు సిద్ధం చేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఉపాధి, తాగడానికి నీరు సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు పోతున్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా రెండు నెలలో తల్లికి వదనం నగదు పంపిణీ చేస్తామన్నారు. బీసీల కోసం ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచింది, బడ్జెట్ లో ఎక్కడైనా ఒక్కరూపాయి కూడా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు. వార్డు, వార్డు, పల్లె, పల్లెకు సీసీ రోడ్లు వేస్తున్నామని, గత ఎమ్మెల్యే ప్రజలకు పలకరించిన పాపాన ఎక్కడ లేదని ఆరోపించారు. వేసవిలో దృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మైక్రో ఫిల్టర్, ట్యాంకర్ల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి..!

**– తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు**



**ఆలూరు,మార్చి 1,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శనివారం మంత్రాలయంకు విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించి అలాగే ఆగిపోయిన మరియు చేయవలసిన అభివృద్ధి పనుల గురించి మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళల నేను అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని వైకుంఠం దంపతులు పేర్కొన్నారు.

## మృతి చెందిన రహంతుల్లా కుటుంబానికి ఆర్థిక సహాయం

**: శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్ని విదాలుగా ఆదుకుంటాం**
**: నీళితోట్ల వీదిలో పర్యటించిన బుడ్డా శైలజమ్మ**
**: ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించండి**
**: భాదిత కుటుంబాలకు భరోసా కల్పిస్తాం**





**ఆత్మకూరు,మార్చి01,ప్రభాతవార్త:** పట్టణంలోని నీళితోట్ల వీదిలో వాంతులు, విరేచనాలతో మృతి చెందిన రహంతుల్లా కుటుంబానికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సతిమణి, బుడ్డా శైలజమ్మ ఆర్థిక సహాయం అందించారు. ముందుగా కాలనీలో పర్యటించి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబుతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా అధికార యంత్రాంగం పనిచేయాలని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విదాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో వార్డు ప్రజలకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలు కలుషిత నీరు లేకపోవడంతో భయందోళన చెందాల్సిన లేదని తెలియజేశారు. పారిశుద్యం, మంచినీటి పైప్పులైన్లు, వైద్య సేవలను ప్రతి ఇంటింటికి తిరిగి అందించే విదంగా చొరవ తీసుకుంటామన్నారు. మృతి చెందిన కుటుంబానికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అండదండలు ఆర్థిక సహాయం ఎల్లవేళాల ఉంటాయని వివరించారు. వీరి వెంటా పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు కలిముల్లా, వైద్యాధికారులు పవన్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## రావుస్ కాలేజి లో రక్తదాన శిబిరం



**ఎమ్మిగనూరు. 01మార్చి ప్రభాతావార్త :** రావుస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రధాన భవనం నందు 47 గురు విద్యార్థిని విద్యార్థుల రక్తదాన శిబిరం విజయవంతమైందని రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేర్ నటరాజ్ రెడ్డి, రావుస్ డిగ్రీ కళాశాల సీఈవో బూదూరు తిరుమలరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులు పోటాపోటీగా 47 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్న వారికి ఎంతో తోడపడుతుందిని రక్తదానం అవసరమైన వారికి పునరజీవనం అందించిన వారిగా నిలుస్తారన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు కె పద్మనాభ రెడ్డి. పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. రావుస్ డిగ్రీ కళాశాల యాజమాన్యం సహకరించిన ఈ రక్తదాన శిబిరానికి, మేము సైతం అంటూ విద్యార్థులు స్పందించిన తీరు అభినందనీయమని రావుస్ డిగ్రీ కళాశాల యాజమాన్యానికి, సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు తదితరులు పాలుగోన్నారు.

## ఒకటవ తారీఖుననే పెన్షన్ భరోసా కల్పించిన ప్రభుత్వం

**–ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం ఒకటవ తారీఖుననే పెన్షన్ దారులకు పెన్షన్ ఇస్తారన్నా భరోసా కల్పించిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో పింఛన్ పంపిణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత వ్ంలో సమయానికి పెన్షన్ ఇస్తారో ఇవ్వరో పక్కనపెడితే పెన్షన్లు ఉంటాయో తీసేస్తారో అన్నభయం ప్రజల్లో ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోటు బడ్జెట్ ఉన్నా ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఒకటవతేదినే ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీకి 11 సీట్లు కాదు కదా ఒక సీటుకే పరిమితం చేస్తారని ఏద్దేవా చేశారు. వైసీపీ నాయకులు సూపర్ సిక్స్‌పథకాల గురించి మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడాలని ఉచిత గ్యాస్ సిలిండర్లలో అల్రెడిగా ఒకటి ఇచ్చామన్నారు. తల్లికి వందనం త్వరలో ఇస్తామని ప్రతిఒక్కటి అమలుచేసిచూపిస్తామన్నారు. కార్య క్రమంలో పెన్షన్ పంపిణి అధికారులు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన నరవ దంపతులు

**– పాడైపోయిన రోడ్లకు నిధులు కేటాయించాలని వినతి**
**– యువతనేతను కలిసేందుకు భారీగా తరలివెళ్లిన తెదేపా నాయకులు,కార్యకర్తలు**



**పెద్దకడుబూరు,మార్చి 1,ప్రభాతవార్త** రాష్ట్ర ఐటి,విద్యా శాఖ మంత్రి,టిడిపి యువనేత నారా లోకేష్ శనివారం మంత్రాలయం పర్యటనకు వచ్చిన సందర్భంగా పెద్దకడుబూరు మండలానికి చెందిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నవర రమాకాంత్‌రెడ్డి ,మాజీ ఎంపిపి నరవ శశిరేఖలు లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విన్నవించారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు నుండి ఆదోని వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోయిందని తక్షణమే నిధులు కేటాయించి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అలాగే పెద్దకడుబూరు నుండి కంబలదిన్నె మీదుగా ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారికి నిధులు కేటాయించి కొత్త రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్ వాల్,హనుమాపురం గ్రామంలో కొట్టాలకు ఇంటి పట్టాలు,తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పెద్దకడుబూరు, కంబదహాల్,మురవని,మేకడోన, చిన్నతుంబళం తదితర గ్రామాల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు లోకేష్‌ను కలిసేందుకు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న,మల్లి,రాజశేఖర్,కంబదహాల్ టిడిపి నాయకులు మురళీకృష్ణ,మధు,మల్లకల్,చిన్నతుంబళం వీరేష్‌గౌడ్, పెద్దకడుబూరు మీసేవ ఆంజనేయులు,అంజి,వివిధ గ్రామాల నుండి నాయకులు హాజరయ్యారు.

# ఫీజు కట్టారు విద్యార్థినికి హాల్ టికెట్ వచ్చింది.. "వార్త ప్రభావం"..

**- ఎట్టికేలకు ఇంటర్ విద్యార్థినికి హాల్ టికెట్ అందించిన యాజమాన్యం..**
**- హాల్ టికెట్ జారీపై ప్రత్యేక దృష్టి..అదనపు ఫీజు చెల్లించి కమీషనర్‌తో చర్చలు..**
**- ఇంటర్ పరీక్షలను రాసేందుకు సిద్ధమయిన విద్యార్థిని అస్మీత..**

**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త** హమ్మయ్య ఎట్టికేలకు పరీక్ష హాల్ టికెట్ ఇంటర్ విద్యార్థిని చేతికి వచ్చింది..తాను పరీక్షలు రాయలేనని మథన పడుతున్న ఈ విద్యార్థినికి ప్రాణం తిరిగివచ్చిట్లయింది..ఈహాల్ టికెట్ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకుని జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు చేసిన కృషి అభినందనీయం.. వివరాలు.. ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి చెల్లించిన ఫీజు రచ్చుమర్రి ఏపిమోడల్ స్కూల్‌లో గల్లంతు కావడంతో హాల్ టికెట్ కోసం వెళ్లిన విద్యార్థికి అసలుపరీక్ష ఫీజు చెల్లించలేదని హాల్ టికెట్‌ను అందించలేదు.. దీంతో ఆందోళన చెందిన ఈ విద్యార్థిని పరిస్థితిని గురించి వార్త దిన పత్రికలో పరీక్ష ఫీజుగల్లంతు విద్యార్థికి రానీ హాల్ టికెట్ అనే శీర్షిక వచ్చిన వార్తకు స్పందించిన పాఠశాల యాజమాన్యం ఉరుకులు పరుగులతో ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లి సమస్యను పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ విషయంపై ఉన్నతాధికారులు తర్జన భర్జన చేసి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదించారు... ఈ మేరకు రాష్ట్ర ఇంటర్ పరీక్షల బోర్డు కమీషనర్ దీనిని ప్రత్యేక కేసుగా తీసుకుని విద్యార్థినికి అన్యాయం జరగరాదనే ఉద్దేశ్యంతో అపరాదరుసునును చెల్లించేలా ఆలస్యంగా హాల్ టికెట్ ఇచ్చేలా చేసి ఎట్టి కేలకు హాల్ టికెట్‌ను విద్యార్థికి ఆన్‌లైన్‌లో ఉంచారు..దీంతో ఊపిరి పీల్చుకున్న పాఠశాలయాజమాన్యం శనివారం విద్యార్థిని ఆస్మీతను, వారి తల్లిదండ్రులను పాఠశాలకు రప్పించి ప్రభుత్వం నుండి వచ్చిన హాల్ టికెట్‌ను విద్యార్థినికి అందించారు..కాగా విద్యార్థిని కంపార్టు



మెంట్ కింద ఈ నెల 5వ తేదిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షను రాయాల్సి ఉంటుందని పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్‌తెలిపారు..ఇక ఇంటర్ పరీక్ష హాల్ టికెట్ రాదని, తాను పరీక్షలను రాయలేనని బాధ పడుతున్న తన కూతురు బాధను గుర్తించి విషయాలను ప్రభుత్వానికిపత్రిక ద్వారా తెలియజేసి వార్త దిన పత్రిక యాజమాన్యానికి విద్యార్థి తండ్రి రూబేన్ కృతజ్ఞతలు తెలిపారు..ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై ఉంది..